పేదల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యం

- గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని
- చౌటపల్లిలో రూ.80.30 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం


ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని, ప్రజాప్రతినిధులు

గుడివాడరూరల్: పేదల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలం లోని చౌటపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు రూ.80.30 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్, ఫిల్టర్‌బెడ్‌లను బుధవారం ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత చౌటపల్లి గ్రామానికి వచ్చిన కొడాలి నానికి గ్రామంలో మొదటిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు, యూత్ సభ్యులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా పంపుహౌస్ రూమ్‌ను సర్పంచ్ వెలగలేటి రమ్య ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలసి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు పార్టీలతో సంబంధం లేకుండా అందేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. పేద వర్గాలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు, సేవలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కుల, మతాలకు అతీతంగా పేదవర్గాలందరికీ విద్యా, వైద్యం, అందుబాటులోకి తీసుకొచ్చి అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కొడాలి నాని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, సూరపనేని కల్యాణ్, ఎంపీపీ గద్దె పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే డీఎన్నార్


వైవాకలో సొసైటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన కొనసాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని వైవాకలో రూ.37.5 లక్షల నిధులతో నిర్మించబోయే సహకార సంఘ భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వీటిలో ప్రధానంగా ఉచిత పంటల బీమా, పంటల నష్టపరిహారం, వైఎస్సార్ రైతుభరోసా, సున్నావడ్డీ రుణాలు ఉన్నట్లు చెప్పారు. టీడీపీ పాలనలో వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడు మాటలను వొమ్ము చేస్తూ నేడు వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా మార్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సహకార సంఘాల ద్వారా తక్కువ వడ్డీకే సులభంగా రుణాలను అందిస్తున్న కేడీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ రుణాలు మంజూరు, వసూళ్ళల్లో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గంగిశెట్టి బేబి సరోజినికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, కైకలూరు ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ సున్న పద్మావతి, ఎంపీటీసీ సభ్యుడు బోయిన నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నాయకులు ఏసుబాబు, విష్ణు, కిషోర్, రామకృష్ణ, కుర్మా సామియేలు, నగుళ్ల వెంకటేశ్వరరావు, బందెల ప్రభాకరరావు, సున్న గోవిందరాజులు, రామారావు, కత్తుల రాంబాబు, నేతల ప్రవీణ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వీధి బాలల సంక్షేమానికి కృషి

సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి

కై కలూరు: వీధి బాలల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి పేర్కొన్నారు. వీధి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎయిం ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థలో చిన్నారులకు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. చిన్నారులకు చట్టాలపై అవగాహన కలిగించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, న్యాయవాదులు ఎంఎస్ రాజు, పి.వసంత్, పి.ప్రసన్నకుమార్, డి.శివప్రసాద్, రమాదేవి, ఏఎస్పై మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

మండవల్లి: సమాచార హక్కు చట్టంపై విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండాలని ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు అన్నారు. కానుకొల్లు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎస్‌వై మాధవకుమార్ అధ్యక్షతన ఐక్య వేదిక మండల శాఖ ఆధ్వర్యాన బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్‌కుమార్ మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

సత్తెనపల్లి ఆర్డీఓగా మురళీకృష్ణ



గుడివాడ టౌన్: గుడివాడ మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణకు పదోన్నతి చేకూరింది. ప్రస్తుతం గుడివాడ కమిషనర్‌గా సేవలందిస్తున్న ఆయన పదోన్నతిపై సత్తెనపల్లి ఆర్డీఓగా బదిలీ అయ్యారు. నూతన మున్సిపల్ కమిషనర్‌కు బాధ్యతలు అప్పగించిన అనంతరం ఆయన గుడివాడ నుంచి బదిలీ అవుతున్నారు.

తహసీల్దార్ రాజ్యలక్ష్మి సేవలు ప్రశంసనీయం

పమిడిముక్కల: తహసీల్దార్ రాజ్యలక్ష్మి సేవలు ప్రశంసనీయమని డీటీ కొడాలి యేసుపాదం, మండల సర్వేయర్ మణికుమార్ కొనియాడారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మిని తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ చేశారు. బదిలీపై వెళుతున్న తహసీల్దార్‌కు బుధవారం రాత్రి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీడ్కోలు సభ జరిపారు. మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ రామకృష్ణకు సన్మానం

పామర్రు: పామర్రు ఎంపీడీఓ యద్దనపూడి రామకృష్ణ తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయినట్లు ఉత్తర్వులు బుధవారం వచ్చాయి. ఈ నేపథ్యంలో మండల పరిషత్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది రామకృష్ణకు బుధవారం సాయంత్రం వీడ్కోలు సభను ఏర్పాటు చేసి సన్మానించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, ఆర్బీకే మండల అధ్యక్షుడు అరుమళ్ల శ్రీనాథ్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ ప్రమీల పాల్గొన్నారు.

వీఆర్వోకు వీడ్కోలు సన్మానం

ఎలకుర్రు(పామర్రు): గ్రామ వీఆర్వో కానుకొల్లు కోదండ రామారావు బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వీఆర్వోను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. స్థానిక పీఏసీఎస్ అధ్యక్షులు కాశీనాధుని నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఎమ్మెల్యే డీఎన్నార్


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కై కలూరు: గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోరారు. పలు అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.25 లక్షలతో శీతనపల్లి, మరో రూ.25 లక్షలతో రామవరం గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. శీతనపల్లిలో లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, కైకలూరు ఏఎంసీ చేబోయిన వీర్రాజు, సర్పంచులు గరికిముక్కు మరియమ్మ, సుండ్రు పద్మావతి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చెరుకవాడ బల రామరాజు, ఉప సర్పంచులు అడవి శివప్రసాద్, వట్టిప్రోలు పద్మ, నాయకులు గోళ్ళ యాదవ్, సురేష్ బాబు, శ్రీను, యేసుబు, నాగమణి పాల్గొన్నారు.

ఏసు ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలి

ఎమ్మెల్యే కొడాలి నాని



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నాని

గుడివాడ టౌన్: ఏసుక్రీస్తు ప్రభువు ఆశీస్సులు సర్వ మానవాళిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో విక్టరీ బాప్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీస్తు సువార్త మహాసభలు ముగింపు సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సందర్భంగా పేదలకు అండగా ఉండాలని ఏసుక్రీస్తు బోధనలను అనుసరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా రూ. 2 లక్షల 50 వేల కోట్లు పేదల ఖాతాలో జమచేశారన్నారు. బాప్టిస్ట్ మిషన్ అసోసియేషన్ కన్వీనర్ వందు మద్దాలి, ఆర్గనైజర్ పాస్టర్ శ్యామ్‌బాబు, పాస్టర్ మందా సువర్ణబాబు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ విక్టర్ పాల్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

– వెలుగు ఏసీ సుందరరావు


మాట్లాడుతున్న వెలుగు ఏసీ సుందరరావు

పమిడిముక్కల: మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెలుగు గుడివాడ ఏరియా కో–ఆర్డినేటర్ డీటీ సుందరరావు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఏపీఎం కేవీ వసంతరావుతో కలిసి మండలంలో ఆసరా సభ ఏర్పాటుపై చర్చించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆసరా, చేయూత, రుణ మాఫీ నిధులతో మహిళలు చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. జీవనోపాధిని మెరుగుపరచుకొంటున్నారన్నారు. పొదుపు సంఘాల బ్యాంకు రుణాల మొత్తం సొమ్మును నాలుగు విడతలుగా పొదుపై ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. ఆసరా నాలుగు విడతలు కలిపి మొత్తం రూ.42.84 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష


మందులకిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

గుడివాడ టౌన్: ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉండాలనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంకల్పం అని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక 20వ వార్డు స్లాటర్‌పేట, 27వ వార్డు బేతవోలు సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2 వైద్యశిబిరాలు నిర్వహించారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. వైద్యులు డాక్టర్ కెజియా, డాక్టర్ కృష్ణ గిరీష్, డాక్టర్ లారా, డాక్టర్ గంగరాజు, డాక్టర్ సుష్మ, డాక్టర్ సునైనా, డాక్టర్ కృష్ణకుమార్, డాక్టర్ రమణ, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసులు, టీపీఓ నాగేంద్ర ప్రసాద్, ఆర్ఓ విజయ్‌కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు బెజవాడ రామ్‌ప్రసాదు పాల్గొన్నారు.

స్కిప్పింగ్ పోటీల్లో పామర్రు విద్యార్థుల ప్రతిభ


విజేతలతో ఎంఈఓ పద్మవాణి, హెచ్ఎం ఇందిరారాణి

పామర్రు: రాష్ట్ర స్థాయిలో జరిగిన రోప్ స్కిప్పింగ్ పోటీల్లో తమ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని ఎంఈఓ పద్మవాణి, పామర్రు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఇందిరా రాణి పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో విజేతలైన విద్యార్థులను బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీల్లో భీమవరంలోని ఎస్‌సీహెచ్ బీఆర్ఎం హైస్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ పోటీల్లో ఎస్.మణికంఠ, భానుచందు సిల్వర్ మెడల్స్‌ను సాధించారని పేర్కొన్నారు. ఉదయ్ కిరణ్ రెండు బ్రాంజ్ మెడల్స్‌ను సాధించగా , డబుల్ అండర్, రిలేలో శ్రీరామ్, స్పీడ్ రిలే లో రిషివర్ధన్, స్పీడ్ రిలేలో మొత్తం ఆరు మెడల్స్‌ను సాధించినట్లు తెలిపారు. విజేతలను పీడీలు జీ మురళి, ఎం రవికిషోర్‌ను ఎంఈఓ పద్మవాణి, హెచ్ఎంలు అభినందించారు. తెలుగు ఉపాధ్యాయిని సీహెచ్ నాగసుబ్బమ్మ పాల్గొన్నారు.

వాగ్మిశ్రీకి వండర్‌బుక్‌లో స్థానం



గుడివాడ టౌన్: హైదరాబాద్‌లోని శ్రీ అష్టలక్ష్మి ఆలయం ప్రాంగణంలో డిసెంబర్ 10న నిర్వహించిన శివ పంచాక్షరి ప్రదర్శన, కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబర్చిన గుడివాడ విద్యార్థిని మాజేటి వాగ్మిశ్రీ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. భద్రాద్రి సాంస్కృతిక వారధి ఆధ్వర్యంలో ఒకే వేదికపై 300 మంది చిన్నారులు చేసిన ఈ ప్రదర్శనలో వాగ్మిశ్రీకి ఈ రికార్డు లభించింది. పాఠశాల విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీమన్నారాయణ అభినందించారు.

ఎమ్మెల్యే నానీకి చిత్రపటాల బహూకరణ


ఎమ్మెల్యేకు చిత్రపటాలను అందజేస్తున్న పోచయ్య దంపతులు

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు నానీకి ఆయన అభిమానులు స్వహస్తాలతో చిత్రీకరించిన చిత్రపటాలను బుధవారం బహూకరించారు. స్థానిక రాజేంద్ర నగర్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ పెద్దపల్లి జిల్లా సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన శనిగరం పోచయ్య–లక్ష్మి దంపతులు వీటిని నానీకి అందజేశారు. తమ ప్రియతమ నాయకుడైన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని ఎమ్మెల్యే నానీకి బహూకరించాలని నిర్ణయించుకుని దాంతో పాటు ఎమ్మెల్యే చిత్రపటాన్ని కూడా గీసి ఆయనకు అందజేశామని దంపతులు తెలిపారు.

వృద్ధులకు అన్నసమారాధన

గుడివాడ టౌన్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బైపాస్ రోడ్‌లోని మమతా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వసతితోపాటు దుప్పట్లు పంపిణీ చేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ధనలక్ష్మి అనే మహిళకు రూ. 5 వేలు, పరిశె సుబ్బారావు అనే వ్యక్తికి కంటి చికిత్స కోసం రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో సేవాసంస్థ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పీవీ శేషగిరిరావు, గుడివాడ శాఖ అధ్యక్షురాలు జయలక్ష్మి, కోశాధికారి గోపిరెడ్డి పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

ధైర్యంతో పబ్లిక్ పరీక్షలను ఎదుర్కోవాలి

ముదినేపల్లి రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు ధైర్యంతో ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి ఆర్వీ నాగరాణి సూచించారు. స్థానిక బీసీ బాలుర హాస్టల్లో నియోజకవర్గంలోని ఐదు బీసీ హాస్టళ్లలో పదో తరగతి విద్యార్థులకు 'ప్రగతికి ప్రేరణ' అనే అంశంపై ప్రత్యేక తరగతులను బుధవారం నిర్వహించారు. నాగరాణి మాట్లాడుతూ పరీక్షలకు మరికొద్ది రోజులు మాత్రమే గడువు ఉన్నందున విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలన్నారు. యోగా గురువు ఉండ్రమట్ల సాంబశివరావు మాట్లాడుతూ మెడిటేషన్‌తో మానసిక ఒత్తిడిని జయించి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. వార్డెన్ పి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకం తెచ్చిన సీఎం

మండవల్లి: నవరత్నాలు తీసుకొచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవశకం సృష్టించారని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము) అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ గూడు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, గృహ నిర్మాణాలకు సొమ్ము మంజూరు చేసిన సీఎం అభినందనీయులన్నారు. ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, తహసీల్దార్ కె.రాజేకుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎ.ఆనందబాబు, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ జె.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు ముంగర మల్లికార్జునరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పం నెరవేర్చాలి

ముదినేపల్లి రూరల్: గ్రామాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి కోరారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా ప్రతి ఇంటికీ డస్ట్‌బిన్లు అందించే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు.

6న ఉపాధి హామీ ప్రజావేదిక

మండవల్లి: ఉపాధి హామీ పథకం కింద 2022 నుంచి 2023 వరకు మండలంలోని 29 గ్రామాల్లో జరిగిన పనులపై ఈనెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు పంచాయతీ రాజ్ తదితర శాఖల సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం అధికారి బుధవారం తెలిపారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

చురుగ్గా ఎస్టీయూ సభ్యత్వ నమోదు

తోట్లవల్లూరు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ పాటుపడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పీతా ఇమ్మానుయేలు పేర్కొన్నారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం చురుగ్గా సాగింది. మండలంలోని చాగంటిపాడు, భద్రిరాజుపాలెం, ఐలూరు, దేవరపల్లి, కుమ్మమూరు, గరికపర్రు గ్రామాల్లో ఇమ్మానుయేలు, ఎస్టీయూ సంఘ ప్రతినిధులు సభ్యత్వ నమోదు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఐ.నాగేశ్వరరావు, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు జయరాజు, మండల ప్రతినిధులు రవి, ఫికోల్, బాల ప్రసాదరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొడాలి నానీని కలిసిన అసిస్టెంట్ కమిషనర్

గుడివాడ టౌన్: గుడివాడ మున్సిపల్ పురపాలక సంఘ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన డీటీవీ కృష్ణారావు బుధవారం ఎమ్మెల్యే కొడాలి నానీని మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం జిల్లా రాజాం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కృష్ణారావు గుడివాడకు బదిలీ అయ్యారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా బాధ్యతలు నిర్వహించాలని ఎమ్మెల్యే కృష్ణారావుకు సూచించారు.

ప్రజలకు వైఎస్సార్ సీపీ అండ

మండవల్లి: ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని కొవ్వాడలంకలో బుధవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఏ నాయకుడు చేయలేని విధంగా సీఎం జగన్ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), ఏఎంసీ చైర్మన్ వీర్రాజు, నాయకులు సయ్యపురాజు గుర్రాజు, జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్ తిరుపతి వెంకన్న పాల్గొన్నారు.

వనిత విదర్భపురి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

గుడివాడ టౌన్: వాసవీక్లబ్ వనిత విదర్భపురి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక వాసవిచౌక్ లోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం జరిగింది. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షురాలిగా లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ లక్ష్మీ సురేఖ, కోశాధికారిగా లక్ష్మి సుజాతలు ప్రమాణ స్వీకారం చేశారు.

అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు

తోట్లవల్లూరు: క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అన్నారు. తోట్లవల్లూరు ఎంపీడీఓ తుంగల స్వర్ణలత ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమెకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ స్వర్ణలతను ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు కొన్నల రామ్మోహన్‌రెడ్డి సత్కరించారు.

రుణాల వసూలు వేగవంతం చేయాలి

ముదినేపల్లి రూరల్: కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో మంజూరు చేసిన రుణాలను వేగవంతంగా వసూలు చేయాలని బ్యాంకు జనరల్ మేనేజర్ బీఎల్ చంద్రశేఖర్ అన్నారు. కేడీసీసీ బ్యాంకు ముదినేపల్లి బ్రాంచి పరిధిలోని సొసైటీల కార్యదర్శులు, సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ పీకేఎస్ ప్రభాకర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాటూరి శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ కుమార్ పాల్గొన్నారు.